ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 16.08.2025 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశ వ్యాప్తంగా ఈరోజు శ్రీకృష్ణ జన్మాష్టమిని భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. రాష్ట్రపతి, ప్రధానమంత్రి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

2. జమ్ము కశ్మీర్ లో మేఘ విస్ఫోటన ఉత్పాతం జరిగిన చిసోటి ప్రాంతంలో ముఖ్యమంత్రి ఓమర్ అబ్దుల్లా బాధితులను పరామర్శిస్తున్నారు.

3. రష్యా అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ల మధ్య జరిగిన ఉన్నతస్థాయి సమావేశం ఉక్రెయిన్ యుద్ధంపై ఎలాంటి ఒప్పందం కుదరకుండానే ముగిసింది.

4. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

**DAY PREZ PM JANAMASHTMI**

దేశ వ్యాప్తంగా ఈరోజు శ్రీకృష్ణ జన్మాష్టమిని జరుపుకుంటున్నారు. ఉదయం నుంచే దేవాలయాల్లో శ్రీకృష్ణ పరమాత్మకు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఉత్తరప్రదేశ్ లోని మధురలో పెద్ద ఎత్తున జన్మాష్టమి వేడుకలు సాగుతున్నాయి. శ్రీకృష్ణుని 5 వేల 252వ జయంతి

ఉత్సవాన్ని గొప్ప పర్వదినంగా నిర్వహిచేందుకు భారీగా ఏర్పాట్లు జరిగాయి. ఈ సంవత్సరం ఆపరేషన్ సిందూర్ విజయాన్ని పురస్కరించుకుని మధుర శ్రీకృష్ణుడు సిందూర పుష్ప అలంకారంతో భక్తులకు దర్శనం ఇవ్వనున్నాడు. గుజరాత్ లోని ద్వారక శ్రీకృష్ణ జన్మ స్థలంలో జన్మాష్టమి ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు జరిగాయి. తెలుగు రాష్ట్రాల్లోనూ గ్రామ గ్రామాన కృష్ణాష్టమి వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. ఉట్లు కొట్టే ఆనవాయితీ పలు చోట్ల కొనసాగుతున్నది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. సర్వ మానవాళి యోగ క్షేమాలు చూడడంతో పాటు ధర్మ మార్గంలో కర్తవ్యం నిర్వహించాలని శ్రీకృష్ణ భగవానుడు మానవాళికి ప్రభోధించారని రాష్ట్రపతి తన సందేశంలో తెలిపారు. దేశాన్ని, సమాజాన్ని పటిష్టపరిచేందుకు ఆ మార్గాన నడవాలని ప్రజలను కోరారు. జన్మాష్టమి పవిత్రమైన పర్వదినమని ప్రజల జీవితాల్లో ఈ పండుగ నూతన శక్తిని ఉత్తేజాన్ని తీసుకురావాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన సందేశంలో ఆకాంక్షించారు.

**NSD**

**J&K: KISHTWAR**

జమ్ము కశ్మీర్ లో మేఘ విస్పోటన ఉత్పాతం జరిగిన చిసోటి ప్రాంతాన్ని సందర్శించేందుకు ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా కిష్టువార్ చేరుకున్నారు. మొన్నటి మేఘ విస్పోటనంలో 60 మంది మరణించగా, దాదాపు 100 మందికి పైగా గాయపడ్డారు. ఆ ప్రాంతపు వాసులతో ఒమర్ అబ్దుల్లా మాట్లాడి విధ్వంస వివరాలను, జనజీవనానికి ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. ఈరోజు ముఖ్యమంత్రి ఘటన జరిగిన ప్రాంతంలో పర్యటించి నష్టాన్ని స్వయంగా పరిశీలించడంతో పాటు అక్కడ అమలు జరుగుతున్న సహాయ, రక్షణ చర్యలను సమీక్షిస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాతోనూ, లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాతోనూ మాట్లాడారు. కేంద్రం నుంచి సాధ్యమైన అన్ని రకాల సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. అక్కడ జరుగుతున్న సహాయ పునరావాస చర్యలను గురించి కూడా ప్రధానమంత్రి తెలుసుకున్నారు.

NSD

**PM DELHI-PROJECTS**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు దేశ రాజధాని ఢిల్లీలో 11 వేల కోట్ల రూపాయలతో చేపట్టిన 2 భారీ జాతీయ రహదారి ప్రాజెక్టులను ప్రారంభిస్తారు. ద్వారక ఎక్స్ ప్రెస్ వే ఢిల్లీ సెక్షన్, అర్బన్ ఎక్స్ టెన్షన్ -2లను ప్రధాని ప్రారంభిస్తారు. ఢిల్లీ,  ఆ పరిసర ప్రాంతాల్లో అనుసంధానత పెంచడం, ప్రజల ప్రయాణ సమయం, ట్రాఫిక్ రద్దీ తగ్గించడం వంటి లక్ష్యాలతో ప్రభుత్వం ఈ ప్రాజెక్టులు పూర్త చేసిందని ప్రధానమంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ సందర్భంగా జరిగే సభలో ప్రసంగిస్తారు.

NSD

**REV. VAJPAYEE FLORAL TRIBUTES**

మాజీ ప్రధానమంత్రి అటల్ బీహారి వాజ్ పేయికి దేశ రాజధానిలోని సదైవ్ అటల్ స్మారక స్థలి వద్ద రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు శ్రద్ధాంజలి ఘటించారు. కేంద్ర మంత్రులు రాజ్ నాథ్ సింగ్, జేపీ నడ్డా, కిరణ్ రిజిజు, గజేంద్రసింగ్ షెకావత్, లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖాగుప్తా పలువురు ఇతర ప్రముఖులు నివాళి అర్పించిన వారిలో ఉన్నారు.

NSD

**PUDUCHERRY- DE JURE TRANSFER DAY**

పుదుచ్చేరి భారత యునియన్ లో విలీన దినోత్సవాన్ని ఈ రోజు జరుపుకుంటున్నారు. ఫ్రెంచ్ వారి ఆధీనంలో ఉన్న పుదుచ్చేరి, కారైకల్, మాహే, యానాం 1962లో అధికారికంగా మన దేశంలో విలీనమయ్యాయి.1954లో కీజూర్ లో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో ఆ ప్రాంతాలు బారత్ లో విలీనం కావడానికి అత్యధిక మెజార్టీతో హర్షద్వానాల మధ్య ఆమోదం లభించింది. కీజూర్ స్మారకం వద్ద పుదుచ్చేరి శాసన సభ స్పీకర్ ఆర్.సెల్వం జాతీయ పతాకాన్ని

ఆవిష్కరించి నివాళులర్పించారు. స్వాతంత్ర్య సమర యోధులను ఈ సందర్భంగా సత్కరించారు.

NSD

బ్రేక్

**NEW-TRUMP-PUTIN MEETING**

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ల  మధ్య అలాస్కాలో జరిగిన ఉన్నతస్థాయి సమావేశం ఉక్రెయిన్, రష్యా యుద్దానికి సంబంధించి ఎటువంటి ఒప్పందం కుదరకుండానే ముగిసింది. అలాస్కాలోని అంకురేగ్ మిలిటరీ బేస్ లో మూడు గంటల పాటు సాగిన ఈ చర్చల ఫలితం గొప్ప పురోగతే కానీ, ఉక్రెయిన్ యుద్ధంపై ఒప్పందం మాత్రం కుదరలేదు. తమ చర్చల్లో కీలకమైన అంశం ఉక్రెయిన్ యుద్ధమేనని పుతిన్ సంయుక్త విలేకర్ల సమావేశంలో తెలిపారు. ఉక్రెయిన్ యుద్ధం ఒక విషాదమని అభివర్ణిస్తూ యుద్దానికి ముగింపు పలకాలని తాను చిత్తశుద్దితో కోరుకుంటున్నానని చెప్పారు. ట్రంప్ తో తదుపరి సమావేశం మాస్కోలో మరో చోట జరగాలని భావిస్తున్నట్లు తెలిపారు. కాగా డొనాల్ట్ ట్రంప్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. తమ సమావేశం ఎంతో ఫలవంతంగా జరిగిందని, అనేక అంశాలు ఆమోదయోగ్యంగా సాగాయని అన్నారు.

**బైట్ ... ట్రంప్**

NSD

**NHAI**

జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ నిన్న స్వాతంత్ర్య దినోత్సవం రోజున దేశవ్యాప్తంగా ఉన్న 1,150 టోల్ ప్లాజాల్లో సంవత్సర కాల పరిమితితో కూడిన ఫాస్టాగ్ పాస్ ను పంపిణీ చేసింది. నిన్న ఒక్క రోజు లక్షా 40 వేల మంది ఫాస్టాగ్ కొన్నారని రోడ్డు రవాణా, ప్రధాన రహదారుల మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

**INDIA'S MERCHANDISE EXPORTS**

దేశ సరుకు వార్షిక ఎగుమతులు గత జులై నెలలో 7.3 శాతం పెరిగి 37.24 బిలియన్ డాలర్లకు చేరాయి. వాణిజ్య పరిశ్రమ శాఖ గణాంకాల ప్రకారం ప్రధానంగా ఇంజినీరింగ్ పరికరాలు, వజ్రాలు, ఆభరణాలు, ఎలక్ట్రానిక్స్, ఫార్మాసూటికల్స్, ఆర్గానిక్, ఇన్ ఆర్గానిక్ కెమికల్స్ మొదలైన వస్తువులు ఎక్కువగా ఎగుమతి అయ్యాయి. గత సంవత్సరం జులైలో 2.81 బిలియన్ డాలర్ల మేర ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు జరగగా, ఈ జులైలో ఇవి 34 శాతం పెరిగి 3.77 బిలియన్ డాలర్ల పెరుగుదల సూచించింది.

NSD

**IMD**

కొంకణ్, గోవాల్లో ఈ రోజు భారీ నుంచి అత్యంత భారీ వర్షపాతం నమోదవుతుందని భారత వాతావరణ శాఖ తెలిపింది.అస్సాం, మేఘాలయ, ఉత్తరాఖండ్, మధ్య మహారాష్ట్ర, తెలంగాణ, పశ్చిమ మధ్యప్రదేశ్, గుజరాత్ లో భారీ నుంచి అతి భారీ వర్షం కురవచ్చునని తెలిపింది. అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, చత్తీస్ ఘడ్, కోస్తా ఆంధ్ర, కర్ణాటక, కేరళ, మరట్వాడాలలో కూడా భారీ వర్షం కురవచ్చునని తెలిపింది. తూర్పు మధ్యప్రదేశ్, తూర్పు రాజస్తాన్, హర్యానా, చండీఘడ్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, సౌరాష్ట్ర, విదర్భ. పశ్చిమ ఉత్తరప్రదేశ్ లలో ఇటువంటి పరిస్థితులే ఉంటాయని తెలిపింది.

NSD

**MAHA- RAINFALL**

ముంబైలో ఈ రోజు భారీ నుంచి అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఈ మేరకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. నిన్న ఉదయం నుంచి ఈ ఉదయం వరకు ఎడతెరిపి లేని వర్షం వల్ల నగరంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. అనేక

ప్రాంతాల్లో వరద నీరు చేరడంతో జనజీవనం స్తంభించింది. అనవసరంగా బయటికి రావొద్దని ముంబై పోలీసులు ప్రజలను కోరారు. కాగా ముంబై సమీపంలోని విక్రోలిలో బురద చరియలు కూలిపోయిన ఘటనలో ఇద్దరు మరణించారు. మరో ఇద్దరు గాయపడ్డారు.

NSD

**DAY PREZ PM JANAMASHTMI**

President Droupadi Murmu and Prime Minister Narendra Modi have extended their greetings to all countrymen on the occasion of Janmashtami. In a social media post, President Murmu wrote, Lord Shri Krishna has shown the entire humanity the path of following duties according to righteousness while remaining dedicated to the welfare of all beings. She urged the citizens to follow the path shown by Lord Krishna and strengthen society and the nation. Prime Minister Mr Modi hoped that Janmashtmi, the sacred festival of faith, joy, and enthusiasm will infuse new energy and zeal into people's lives.

**PM DELHI-PROJECTS**

Prime Minister Narendra Modi will inaugurate two major National Highway projects worth around 11 thousand crore rupees in New Delhi tomorrow. These projects include the Delhi section of the Dwarka Expressway and the Urban Extension Road-II (UER-II). In a statement, the Prime Minister's Office said the projects have been developed under the Government's comprehensive plan to decongest the national capital, with the objective of greatly improving connectivity, cutting travel time, and reducing traffic in Delhi and its surrounding areas. On the occasion, Mr Modi will also address the gathering.

**REV. VAJPAYEE FLORAL TRIBUTES**

President Droupadi Murmu and Prime Minister Narendra Modi today paid floral tributes to former Prime Minister Atal Bihari Vajpayee at his memorial Sadaiv Atal in the National capital. Union Ministers Rajnath Singh, JP Nadda, Kiren Rijiju, Gajendra Singh Shekhawat, Lok Sabha Speaker Om Birla, Delhi CM Rekha Gupta **including several other dignitaries** were also present on the occasion.

## PUDUCHERRY- DE JURE TRANSFER DAY

De Jure Transfer Day was celebrated today in Puducherry. The day marks the formal transfer of the erstwhile French settlements of Puducherry, Karaikal, Mahe and Yanam to the Indian Union in 1962, following the Treaty of Cession. Earlier, in 1954, a referendum was held at Keezhur where an overwhelming majority voted in favour of joining India.

At the Keezhur Memorial, Puducherry Legislative Assembly Speaker R. Selvam unfurled the National Flag and paid tributes. Freedom fighters were honoured at the event. In Yanam, Regional Administrator R. Munisamy and other dignitaries paid floral tributes at the Freedom Fighters' Memorial at Gandhi Municipal Park.

## NEW-TRUMP-PUTIN MEETING

The high stake summit between Russian President Vladimir Putin and US President Donald Trump in Alaska concluded without a deal on Ukraine-Russia conflict. The talks were held a nearly three-hour at the Elmendorf-Richardson military base in Anchorage, Alaska, characterized as 'great progress' but did not emerge with an agreement on the war in Ukraine. Addressing the joint conference after the meeting, Russian President Vladimir Putin said the central issue of their discussion was the Ukraine conflict. Putin said he is sincerely interested in putting an end to the conflict and he described it as a tragedy. He said Russia needs to eliminate the "primary causes" of the conflict and warned Ukraine and Europe must not sabotage talks. Discribing the situation in Ukraine as a fundamental threats to our security, the Russian President said it was time to move from confrontation to dialogue, and he called the meeting a long overdue. He also claimed at one point that the war in Ukraine would not have happened had Trump been President in 2022. Mr Putin also floated a different location for his next meeting with President Donald Trump in Moscow.

## NHAI

The National Highways Authority of India (NHAI) has successfully implemented the 'FASTag Annual Pass' facility at 1 thousand 150 Toll Plazas across the country on 79th Independence day yesterday. According to the Road Transport and Highways Ministry, around 1 lakh 40 thousand users have purchased and activated the annual pass till 7 PM, on the first day of implementation. It added that almost 1 lakh 40 thousand

transactions were recorded on toll plazas. The Ministry further informed that NHAI officials and Nodal officers have also been appointed on each toll plaza to ensure a smooth travel experience for the pass users.

**EXPORTS**

India's merchandise exports showed a strong performance in July, registering an increase of around 7.3 per cent to 37.24 billion dollars on an annual basis. According to provisional data by the Ministry of Commerce and Industry, major drivers of goods exports growth were engineering goods, gems and jewellery, electronics, pharmaceuticals and organic and inorganic chemicals. Among these, electronic goods exports increased around 34 per cent from 2.81 billion dollars in July 2024 to 3.77 billion dollars last month.

**IMD**

India Meteorological Department (IMD) has forecast very heavy to extremely heavy rainfall over Konkan and Goa today. The Met Department also predicted heavy to very heavy rainfall over Assam, Meghalaya, Uttarakhand, Madhya Maharashtra, Telangana, West Madhya Pradesh and Gujarat Region. Heavy rainfall is also expected over Arunachal Pradesh, Nagaland, Manipur, Mizoram, Tripura, Chhattisgarh, Coastal Andhra Pradesh, Karnataka, Kerala, Mahe, and Marathwada. Similar conditions are likely to prevail over East Madhya Pradesh, East Rajasthan, Haryana, Chandigarh, Himachal Pradesh, Punjab, Saurashtra, Vidarbha and West Uttar Pradesh.

**MAHA- RAINFALL**

The India Meteorological Department (IMD) has issued a Red Alert for heavy to very heavy rainfall in Mumbai for today. Intermittent rains have been lashing the city since yesterday morning, with intense showers reported in several areas during the early hours today. The continuous downpour has caused severe water-logging in many parts of the city, disrupting daily life and traffic. The Mumbai Police have issued an advisory, urging citizens to avoid unnecessary travel. Meanwhile, the IMD has issued an orange alert for neighboring Raigad and yellow alert for Palghar and Thane.